ఇన్‌ఫార్మల్ నోట్ తేది. 02-05-2017.

# క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు బుకీల అరెస్టు

నగరంలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతుందని వచ్చిన సమాచారం మేరకు నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊర్మిళానగర్‌లో గత కొంత కాలంగా సెల్‌ఫోన్‌లు ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు వచ్చిన పక్క సమాచారం మేరకు భవానీపురం ఇన్‌స్పెక్టర్ గారు వారి సిబ్బందితో కలసి రైడ్ చేయగా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఊర్మిళానగర్ గాందీబొమ్మరోడ్డుకు చెందిన ఉండుముల సుబ్బారెడ్డి (35సం॥)ను ది.02.05.2017న అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి రూ.2,81,000/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అదేవిధంగా ది.01.05.2017న భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊర్మిళానగర్‌లోని ఒక మెడికల్ షాపును కేంద్రంగా చేసుకుని క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న యం.తిరుపతయ్య మరియు దేవరకొండ నరసింహారావులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.64,450/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--